APTEL/2023/88044
తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ
సంపుటి : 01 | సంచిక : 45 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, సెప్టెంబర్ 3, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-




# వరద ప్రాంతాల్లో.. చంద్రబాబు పర్యటన

## బాధితులకు ధైర్య వచనాలు
## సహాయక చర్యలు ముమ్మరం
## అధికారులతో టెలికాన్ఫరెన్ ద్వారా సూచనలు

**అమరావతి,సెప్టెంబర్ 2(పీపుల్స్ మోటివేషన్):**

విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటన ముగిసింది. సోమవారం ఉదయం నుంచి ముంపు ప్రాంతాల్లో సుమారు నాలుగు గంటల పాటు నిర్విరామంగా సీఎం పర్యటించారు. యనమలకుదురు, పటమట, రామలింగేశ్వర నగర్, జక్కంపూడి, భవానీపురం తదితర ప్రాంతాల్లో సీఎం పర్యటించి బాధితులతో మాట్లాడారు. ప్రకాశం బ్యారేజీ దిగువ లోతట్టు ప్రాంతాలు, ఎగువ ప్రాంతాల్లోనూ పర్యటించారు. వాహనం వెళ్లగలిగినంత దూరం అందులో.. మిగిలిన చోట్ల కాలినడక వెళ్లారు. కొన్నిచోట్ల మోకాలి లోతు నీటిలోనూ నడుచుకుంటూ వెళ్లారు. బురదలో కాలినడకనే తన పర్యటనను కొనసాగించారు. మరింత ఎక్కువ నీరు ఉన్న ప్రాంతాల్లో బోటు ద్వారా బాధితుల వద్దకు చేరుకుని వారితో స్వయంగా మాట్లాడి కష్టాలు తెలుసుకున్నారు. బాధితులు చెప్పే ఫిర్యాదుల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ఆదుకుంటుందని.. ధైర్యంగా ఉండాలంటూ ప్రజల్లో భరోసా కల్పించారు. ప్రజలను కాపాడే విషయంలో ప్రయత్నాలు ఎక్కడా ఆగకూడదని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై సోమవారం ఉదయం విజయవాడ కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఒక్క రాత్రి ధైర్యంగా ఉండాలని ముంపు ప్రాంతాల ప్రజలకు హామీ ఇచ్చానని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ హామీ నిలబెట్టుకునే దిశగా యంత్రాంగం పనిచేయాలన్నారు. ఎంతమందిని రక్షించగలిగామన్నదే మన లక్ష్యం కావాలన్నారు. బోట్లు కూడా కొట్టుకుపోయే సవాళ్లు మన ముందున్నాయన్నారు. బోట్లలో వచ్చిన వారిని తరలించేందుకు బస్సులు సిద్ధంగా ఉంచాలన్నారు.. అవసరమైతే వృద్ధులు, రోగులు ఇబ్బంది పడకుండా..

- మిగతా 7లో..





## వరదప్రాంతాల్లో పర్యటించండి

వరదలను జాతీయవిపత్తుగా గుర్తించండి
ప్రధానికి సిఎం రేవంత్ లేఖ
వరదలపై అధికారులు, మంత్రులతో సమీక్ష
చనిపోయిన కుటుంబాలకు
సాయం 5లక్షలకు పెంపు
పశువులకు సాయం 30 నుంచి 50వేలకు పెంపు
మేకలు గొర్రెల సాయం 3 నుంచి 5వేలకు
పెంచుతూ నిర్ణయం
పంటనష్టపోయిన ఎకరాకు పదివేల
ఆర్థిక సాయం
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు రూ.5 కోట్లు
భవిష్యత్ అవసరాల కోసం తెలంగాణ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సంస్థ ఏర్పాటు




2

## వైఎస్ చిత్రపటానికి రేవంత్ నివాళి

**హైదరాబాద్,సెప్టెంబర్ 2(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఆయనకు నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో వైఎస్సార్ చిత్రపటానికి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఈ మేరకు వైఎస్ఆర్ ఫొటోను ట్విట్టర్‌లో పోస్ట్ చేస్తూ సిఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'పేదల హృదయాల్లో తడి ఆరని సంక్షేమ సంతకం, తెలుగు ప్రజల మనసుల్లో అభిమానపు ప్రతిరూపం' డాక్టర్ వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు నా ఘన నివాళి అని సిఎం రేవంత్ తెలియజేశారు. కాగా, ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం, దివంగత నేత వైఎస్ఆర్ 2009 సెప్టెంబర్ 2న ఆంధ్రప్రదేశ్ లో రచ్చబండ కార్యక్రమానికి వెళుతుండగా ప్రమాదం జరిగింది. నల్లమల్ల అడవిలో పావురాల గుట్ట వద్ద హెలికాప్టర్ కూలిపోవడంతో వైఎస్ మరణించిన విషయం తెలిసిందే.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# అమరావతిపై వైకాపా దుష్ప్రచారం





### ఎప్పుడూ లేనంతంగా కృష్ణాకు వరదపోటు
### బుడమేరుకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు
### మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి,సెప్టెంబర్ 2(పీపుల్స్ మోటివేషన్):**

గత 5 ఐదేళ్లలో వైసీపీ పాలకుల తప్పులు, పాపాలకు మనం బాధితులమయ్యామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. అమరావతిపై దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని చెప్పారు. అమరావతిపై విషం చిమ్మడం వైసీపీకి మొదట్నుంచీ అలవాటేనని విమర్శలు చేశారు.రాజధాని అమరావతికి ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వంపై దుష్ప్రచారానికి వైసీపీ కుయుక్తులు పన్నుతోందని ఆరోపణలు చేశారు. అమరావతి ముంపు ప్రాంతమనే జగన్ దుష్ప్రచారానికి కొందరు యత్నం చేస్తున్నారని విమర్శలు చేశారు. కొన్ని పేటీఎం బృందాలు, పెయిడ్ ఛానళ్లు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. 11.5 లక్షల క్యూసెక్కులు పోటెత్తినా అమరావతి చెక్కుచెదరలేదని అన్నారు. ప్రకాశం బ్యారేజీకి 4 బోట్లు కొట్టుకురావడం వెనుక వైసీపీ కుట్ర ఉండొచ్చని అన్నారు. వైసీపీ నేతలు దుర్మార్గం చేయగల ఘనులేనని మంత్రి నిమ్మల రామానాయడు పేర్కొన్నారు. ఇది జగన్ ప్రభుత్వ పాలనా వైఫల్యమని చెప్పారు. బుడమేరును 35 వేల క్యుసిక్?లకు పెంచాలని టీడీపీ హయాంలో నిర్ణయించామని తెలిపారు. కేవలం 25 వేల క్యుసిక్ వరద నీరు వస్తే శాంతినగర్ వద్ద 3 చోట్ల బ్రీఛ్ అయ్యిందని తెలిపారు. మంతెన సత్యనరాయణ రాజు ఆశ్రమం వద్ద ఔట్ స్లూయిస్ 75 శాతం సరిచేశామని తెలిపారు. అక్కడ ఆ గేట్లకు కనీసం గ్రీజ్ పెట్టకపోవడం వల్ల ఆ గేట్లు కొట్టుకుపోయాయని అన్నారు. 69 నెంబరు గేట్ వద్ద కౌంటర్ వెయిట్ డ్యామేజ్ అయిందని చెప్పారు. దాన్ని తిరిగి కన్నయ్య నాయుడు ద్వారా ఆయన్ను రప్పించి గేట్?ను రిపేర్ చేయిస్తామని తెలిపారు. ఆ గేట్ కౌంటర్ వెయిట్?ను రిపేర్ చేస్తామని అన్నారు. ఫ్లడ్ తగ్గితే గేట్?ను క్లోజ్ చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. 2,3 నెలల్లో కురవాల్సిన వర్షం తక్కువ గంటల్లో 24 గంటల్లో కురవడం వల్ల ప్రమాదం సంభవించిందని వివరించారు. వరద ప్రభావం లేని జిల్లాల మంత్రులకు ఇక్కడ బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. అన్ని సరిహద్దు జిల్లాల నుంచి ఫుడ్ పాకెట్స్ అందించాలని నిర్ణయించామని అన్నారు. ఇంత ఎఫెక్టివ్‌గా ప్రభుత్వం పనిచేస్తుంటే వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లడుతున్నారని మండిపడ్డారు. బోటులు వచ్చి ప్రకాశం బ్యారేజీకి తగలడం వెనుక కుట్ర ఉందమోనని చెప్పారు.. ఇప్పుడు తమ ప్రయారిటీ కాదని చెప్పారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడం తమ లక్ష్యమని చెప్పారు. ఫేక్, పేటైఎం న్యూస్ మీరు నమ్మొద్దని అన్నారు. ప్రజలు పిలిస్తే పలికే విధంగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా రాజధానిపై వైసీపీది విషప్రచారమని విమర్శలు చేశారు. ఆయన ప్రతిపక్షంలో ఓకే అని తర్వాత 3 ముక్కలట ఆడారని అన్నారు. హైదరాబాద్, చైన్నె చిన్న వర్షానికి మునిగిపోతున్నాయన్నారు. అమరావతి ముంపు లేని ప్రాంతమని స్పష్టం చేశారు. అబద్దాలు, అసత్యాలు నిత్యం వైసీపీ చెబుతోందని విమర్శలు చేశారు. ప్రకాశం బ్యారేజి విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. ఫ్లడ్ తగ్గితే గేట్ క్లోజ్ చేయడానికి ఇబ్బంది లేదని అన్నారు. ప్రకాశం బ్యారేజ్‌ను అనుకొని విజయవాడ, గుంటూరు, సిటీ ప్రజలు ఉన్నారని తెలిపారు. సాయం అందించడంలో ఆలస్యం లేకుండా చూస్తున్నామని చెప్పారు. పులిచింతల, ప్రకాశం బ్యారేజికి మధ్య లోకల్ క్యాచ్ మెంట్ నుంచి 5 లక్షల క్యూసిక్‌లు వచ్చాయన్నారు. ఫ్యూచర్‌లో ఇలాంటి ఫ్లడ్ వచ్చినప్పుడు బుడమేరుకు శాశ్వత పరిష్కారం చూడాలని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.11.80 లక్షల క్యూసెక్కుల వరద నీరు కృష్ణా నదికి వస్తుంది. ఇది కృష్ణానది చరిత్రలోనే అతి ఎక్కువ ఫ్లడ్ అన్నారు.. పరిపాలనాదక్షుడు చంద్రబాబు సీఎంగా ఉండటంతో పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గత 5 ఏళ్ల జగన్ పాలనలో జలవనరుల శాఖ తీవ్ర నిర్లక్ష్య ఫలితమే బుడమేరుకు వరద అన్నారు.. ఇవాళ రాత్రికి బుడమేరుకు పడిన మూడు గండ్లను పుడుస్తామన్న ఆయన.. ఇందు కోసం అధికారులు తీవ్రంగా పనిచేస్తున్నారని వెల్లడించారు. ప్రకాశం బ్యారేజీ గేట్లకు బొట్లు తగిలి గేట్లు కొంత దెబ్బతిన్నాయన్నారు. గేట్ల నిపుణు మరమత్తులు చేయనున్నారు. ప్రస్తుతానికి గేట్లు వలన ఇబ్బంది లేదన్నారు. అతి తక్కువ గంటల్లో భారీగా వర్షం పడింది. వరద ప్రభావం లేని అధికారులను విజయవాడకి తెప్పిస్తున్నాం అన్నారు. చుట్టూ పక్కల నగరాల నుంచి ఫుడ్ ప్యాకెట్లను రప్పిస్తున్నాం. ప్రకాశం బ్యారేజీకి ఒకేసారి నాలుగు బోట్లు గుద్దుకోవడం వెనుక కుట్ర కోణం లేకపోలేదు అనే అనుమానాలు వ్యక్తం చేశారు. వైసీపీ వాళ్లు అలాంటి వాళ్లే అని ఆరోపించారు..




## వరదప్రాంతాల్లో పర్యటించండి

### వరదలను జాతీయవిపత్తుగా గుర్తించండి
### ప్రధానికి సిఎం రేవంత్ లేఖ
### వరదలపై అధికారులు, మంత్రులతో సమీక్ష
### చనిపోయిన కుటుంబాలకు సాయం 5లక్షలకు పెంపు
### పశువులకు సాయం 30 నుంచి 50వేలకు పెంపు
### మేకలు గొర్రెల సాయం 3 నుంచి 5వేలకు పెంచుతూ నిర్ణయం
### పంటనష్టపోయిన ఎకరాకు పదివేల ఆర్థిక సాయం
### ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు రూ.5 కోట్లు
### భవిష్యత్ అవసరాల కోసం తెలంగాణ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సంస్థ ఏర్పాటు




**హైదరాబాద్, సెప్టెంబర్ 2(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలని అందులో పేర్కొన్నారు. రాష్ట్రానికి తక్షణ సాయం అందజేయాలని లేఖలో కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య లేకుండా కమిషనర్లు చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గంలో బయలుదేరారు. మార్గమధ్యలో కోదాడలో ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించనున్నారు. రాత్రి ఖమ్మంలో బస చేయనున్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో సీఎం పర్యటించనున్నారు. తెలంగాణలో వరద సాయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పెంచుతూ కీలక ప్రకటన చేశారు. వరదల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం 4 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. సోమవారం కమాండ్ కంట్రోల్ రూంలో వర్షాలపై సమావేశం నిర్వహించారు. చనిపోయిన పాడి గేదెలు ఒక్కో దానికి ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ. 30 వేల నుంచి రూ. 50 వేలకు పెంచాలని, మరణించిన మేకలు, గొర్రెలకు ఒక్కోదానికి ఇచ్చే రూ. 3 వేల సాయం రూ.5 వేలకు పెంచాలని సీఎం ఆదేశించారు. తక్షణం బాధిత కుటుంబాలకు అందించాలని సూచించారు. వర్షాలు, వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంటలకు ఒక్కో ఎకరానికి రూ. 10 వేల చొప్పున పంట నష్ట పరిహారం అందించేందుకు తక్షణ ఏర్పాట్లు చేయలని ఆదేశించారు. కంటింజెన్సీ ఫండ్ కింద ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లా కలెక్టర్లకు ఒక్కొక్కరికి రూ.5 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలోనే కాకుండా, జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూంలు 24 గంటలు పని చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, వెంటనే క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని చెప్పారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, నిత్యావసర వస్తువుల పంపిణీ,, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలతో వాటిల్లిన నష్టంపై అన్ని విభాగాల నుంచి ప్రాథమిక నివేదికలు తెప్పించి, కేంద్ర ప్రభుత్వం నుంచి తక్షణ సాయం కోరేందుకు నివేదికను సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలో జరిగిన ఈ ప్రకృతి వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ లేఖ రాయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అధికార బృందాలతో పాటు స్వయంగా ప్రధాన మంత్రి ఈ విపత్తును పరిశీలించేందుకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కునేందుకు తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. 25 పెద్ద టవర్లు కూలిపోయినప్పటికీ విద్యుత్తు సిబ్బంది వెంటనే కరెంట్ సరఫరాను పునరుద్ధరించారని గుర్తు చేశారు. అదే విధంగా 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్తు సమస్యలు, ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని గుర్తించి తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించి నష్టాలను నివారించాలని చెప్పారు. వాగులు, వంకలు పొర్లుతున్న దృష్ట్యా దెబ్బతిన్న రోడ్లు, వరద ప్రవహిస్తున్న రోడ్లపై నుంచి ఎవరూ దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. రెవిన్యూ, పోలీసు, ఇతర విభాగాల అధికారులు బృందాలు ఏర్పడి అన్ని చోట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలిపారు.



## వరదసహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం

### ట్విట్టర్ ద్వారా కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 2(పీపుల్స్ మోటివేషన్):**

భారీ వర్షాల కారణంగా ముంచెత్తిన వరదల సమయంలో సహాయక చర్యలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా వరదలో రాణి గారు , వారి ముగ్గురు పిల్లలు చిక్కుకుంటే ప్రభుత్వం స్పందించదు. మధిర నుంచి వారి బంధువులు గజ ఈతగాళ్లని రప్పించి వారే ప్రాణాలు కాపాడుకోవాలి. ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుంటే.. ఒక జేసీబీ డ్రైవర్ సోదరుడు తన ప్రాణాలకు తెగించి 9 మంది ప్రాణాలను కాపాడాలి. ధైర్యం చెప్పి రక్షించాల్సిన మంత్రులు, చివరికి దేవుడే దిక్కు అని చేతులెత్తేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూ.25 లక్షల నష్టపరిహారం డిమాండ్ చేస్తారు. ఇప్పుడు రూ.5 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుంటారా?. ప్రతిపక్షాలు ఎన్ని ప్రజాసమస్యలు ఎత్తిచూపినా స్పందించరు. వరదలతో సతమతమవుతున్న ప్రజలు సాయం కోరితే లాఠీచార్జీలతో వారిని హింసిస్తారా?. సిగ్గు తెచ్చుకోండి ముఖ్యమంత్రి గారు' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. సెక్రటేరియట్‌లోని వరద సహాయ కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి. ఆదివారం నుంచి ఇప్పటి వరకు 120 ఫిర్యాదులు అందాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా నుంచే వచ్చాయి. ఆయా జిల్లాల్లో పరిస్థితుల మేరకు ఇప్పటి వరకు 69 పునరావాస కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు 2,761 మందికి పునరావాస కేంద్రంలో ఆశ్రయం కల్పించారు.

## కడెం ప్రాజెక్టును పరిశీలించిన శ్రీధర్ బాబు

**నిర్మల్,సెప్టెంబర్ 2(పీపుల్స్ మోటివేషన్):**

నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టును మంత్రి శ్రీధర్ బాబు, ఎంఎల్‌ఏ బొజ్జు పటేల్ పరిశీలించారు. కడెం ప్రాజెక్టులోకి కొనసాగుతున్న వరద పరిస్థితి, వరద గేట్ల ద్వారా విడుదల చేస్తున్న నీటి వివరాలు, ప్రాజెక్టు వద్ద చేపట్టిన అప్రమత్త చర్యలు వంటి పూర్తి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి ఉన్నందున ఎవరూ గోదావరి పరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదని మంత్రి సూచించారు.

## ఆస్పత్రుల్లో రక్షణ టీమ్‌ల ఏర్పాటు

### ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి దామోదర

హైదరాబాద్,సెప్టెంబర్ 2(పీపుల్స్ మోటివేషన్): ఆస్పత్రుల్లో రక్షణ టీమ్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలో ప్రభుత్వ ఆసుపత్రులలో, మెడికల్ కాలేజ్‌లలో సెక్యూరిటీ బలోపేతంపై సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2008 సంవత్సరంలో రూపొందించిన యాక్ట్ 11పై చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో భద్రతను కట్టుదిట్టం చేసి ఆస్పత్రి సిబ్బందికి ముఖ్యంగా మహిళా డాక్టర్లు, మహిళ నర్సింగ్ ఆఫీసర్లు , సిబ్బందికి రక్షణగా షీ టీంలతో రాత్రి సమయాలలో పెట్రోలింగ్ చేసేలా నిబంధనలు రూపొందించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. అన్ని టీచింగ్ ఆస్పత్రులలో అవుట్ పోస్టులు శాశ్వత ప్రాతిపదికన నిర్మించడానికి చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న టిమ్స్ ఆసుపత్రులలో ఇప్పటికే పోలీస్ అవుట్ పోస్టులను నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించాలన్నారు. రాష్ట్రంలో 10 టీచింగ్ ఆస్పత్రుల్లో ఇప్పటికే పోలీస్ అవుట్ పోస్టులను నిర్మించామన్నారు. ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీలు తప్పనిసరిగా ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ చట్టం ప్రకారం గుర్తింపు పొంది ఉండాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో అన్ని స్థాయిల నుండి అన్ని ఏరియా హాస్పిటల్ల వరకు ఆస్పత్రులలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు సీసీ కెమెరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లకు అనుసంధానం చేయాలన్నారు. భద్రతపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించాలన్నారు. ఆస్పత్రి వైద్య శాఖ అధికారులు, స్థానిక పోలీసులు సమన్వయం చేసుకొని భద్రతను బలోపేతం దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఆస్పత్రులలో మహిళ డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, సిబ్బంది భద్రతపై సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనలపై హాస్పిటల్ సేఫ్టీ కమిటీని నియమించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనల మేరకు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో హాస్పిటల్స్ సేఫ్టీ కమిటీ భద్రతాపరమైన నియమాలను రూపొందించాలని మంత్రి సూచించారు. ఈ నెల సెప్టెంబర్ 14వ తేదీ లోపు రిపోర్టు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ఆస్పత్రి వైద్యులు నర్సులు భద్రతలో భాగంగా నమోదైన కేసులను యాక్ట్ 11 ఆఫ్ 2008 ప్రకారం రిజిస్టర్ చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలను వెంటనే సమర్పించాలని మంత్రి అధికారులకు ఆదేశించారు.ఉమ్మడి 10 జిల్లాల ప్రతిపాదికన ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి కేసుల విచారణ వేగవంతం అయ్యేలా కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. హోం శాఖ, వైద్య ఆరోగ్యశాఖ విడివిడిగా సంయుక్తంగా చేపట్టాల్సిన చర్యలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి ఆసుపత్రిలో సెక్యూరిటీ హౌజ్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్తా, తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అదనపు డైరెక్టర్ జనరల్ అనిల్ కుమార్, రాష్ట్ర ప్రజారోగ్యం , కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్, రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి, రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వాణి, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు, ఎస్పీఎఫ్ అధికారి త్రినాథ్ పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । సెప్టెంబర్ । 3 । 2024



# సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ ఆసుపత్రి

**భయభ్రాంతులకు గురవుతున్న సిబ్బంది పేషెంట్లు**



**పెబ్బేరు/వనపర్తి, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి భవనం శిథిలా వస్త్ర పరిస్థితుల్లో ఉన్నందున ఎడతెరిపిలేని వర్షంతో గోడల వెంబడి నీరుకారుతుంది. వర్షాల కారణంగా రోగులు బాగానే వస్తున్నారు వర్షాల పడుతుండడంతో గోడలు మెత్తగా అవడంతో అవి చూసి రోగులు భయపడుతున్నారు. వ్యాక్సిన్లు భద్రపరిచే గదిలో వర్షపు నీరు ఇంకుతోంది. కరెంటు పోతే జనరేటర్ కూడా. దీంతో వాయక్సిన్ కోల్డ్ చైన్ పరిస్థితి ఏంటని స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు ఆందోళనలో ఉన్నారు. అలాగే మెడిసిన్స్ నిల్వ ఉంచే గది పేన మొత్తం పెచ్చూలడటంతో కారుతోంది. ప్రస్తుతం మందులు వర్షపు నీటిలోనే ఉన్నాయి. జనాలకు దెబ్బలు తగిలితే ఫస్టెయిడ్ చేసే చోట పైన పెచ్చులూడింది. అది ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. ఇక ఆసుపత్రిలో మంచాలు లేవు. సెలైన్ బాటిళ్లు పెట్టడానికి రెండే స్టాండ్లు ఉన్నాయి. ఎక్కువ మంది వస్తే గోడకు తాడు కట్టి సెలైన్ బాటిల్ దానికి తగిలించి గ్లూకోజ్ బాటిల్ నెడతారు. తాగడానికి నీరు కూడా ఉండదు. పెషంట్లకు మూత్ర పరీక్ష చేయాలన్నా.. సిబ్బంది శౌచాలయాలకు వెళ్లాలన్నా ఉన్న ఒక్క బాత్రూం దరిద్రంగా తయారైంది. రోగులతో సహా టాయిలెట్ వచ్చిందటే ఉద్యోగులు కూడా భయపడాల్సిందే. స్టాఫ్ నర్సుల కు కేటాయించిన రూం అయితే దారుణంగా ఉంది. వర్షం వచ్చిందంటే నైట్ పూట డ్యూటీలు చేసే స్టాఫ్ నర్సులకు నరకం కనిపిస్తుంది. కరెంటు ఉండదు.. నీరు కారుతుంటాయి. ఆసుపత్రి బయట భయంగా కూర్చొని డ్యూటీ చేయాల్సిన దుస్థితి నెలకొంది. అందుకని ప్రభుత్వం కొత్త బిల్డింగు కట్టించే ప్రయత్నం చేయాలని కోరుతున్నారు.

# పేద విద్యార్థికి ట్యాబ్ అందజేసిన యువ నేత కోనేటి వెంకటేశ్వర్లు



**కర్నూలు, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని రాయల అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రోపా జనరల్ సెక్రెటరీ కోనేటి వెంకటేశ్వర్లు పేద విద్యార్థికి ట్యాబ్ ను అందజేశారు. స్థానిక కర్నూలు నగరంలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద జరిగిన పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకల్లో సంఘ పెద్దల చేతుల మీదుగా ట్యాబ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రోపా అధ్యక్షులు చింతలపల్లి రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ చంద్రమోహన్, కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు అర్జా రామకృష్ణ, పొలిటికల్ వింగ్ గౌరవ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ రెడ్డి, అధ్యక్షులు ఈశ్వర్ కుమార్ రాయల్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు విస్తృతం చేద్దామన్నారు. పేద విద్యార్థికి ట్యాబ్ ను అందజేసిన యువ నేత కోనేటి వెంకటేశ్వర్లను సంఘ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అనిమిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మండ్లెం రవి, వాసు, మహిళా ప్రతినిధులు కప్పట్రాళ్ల హేమలత, బ్రాహ్మణి తదితరులు పాల్గొన్నారు.

# వీధిలైట్లు, డ్రైనేజీ కాలువలు, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలి

**మౌలిక వసతులు కల్పించడంలో అధికారుల వైఫల్యంపై సిపిఐ ధర్నా**



**దేవనకొండ, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల కేంద్రమైన దేవనకొండ నందు వీధిలైట్లు, సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి సరికాదని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం. నరసారావు ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మేజర్ గ్రామపంచాయతీ నందు గల సమస్యలపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేజర్ గ్రామపంచాయతీ నందు కొన్ని కాలనీల నందు వీధిలైట్లు లేక రాత్రి సమయాలలో వీధి కుక్కలు, విష సర్పాల బారినుండి చిన్నపిల్లలు, వృద్ధులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే వర్షం వస్తే మురుగునీరు ప్రధాన రహదారులపై ప్రవహిస్తున్న కూడా చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో గ్రామంలోని వీధులన్నీ మురికి కూపాలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంత మార్కెట్ కు ప్రహరీ గోడ నిర్మిస్తూ, షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో సేకరించిన చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయడంతో పలు రహదారులు దుర్గంధ భరితంగా మారుతున్నాయని, సేకరించిన చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్ కు తరలించాలని డిమాండ్ చేశారు. తాగునీటి పైపులైన్లు మురికి కాలువల నందు ఏర్పాటు చేయడంతో లీకేజీలు వచ్చినప్పుడు అందులో నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం గతంలో అనేకమార్లు అధికారులను ప్రజాప్రతినిధులను కోరినప్పటికీ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మేజర్ గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో దశలవారి ఉద్యమాలకు సన్నద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజాసంఘాల నాయకులు వీరాంజనేయులు, భాష, సుల్తాన్,రామాంజనేయులు, వీరస్వామి, నాగరాజు, కోదండ, శ్రీనివాసులు, కోమేష్, నాగేంద్ర, మద్దిలేటి, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు భాస్కర్,రామంజి తదితరులు పాల్గొన్నారు.

# నీటి ముప్పునకు గురైన పంట పొలాల పరిశీలన



**దేవనకొండ, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్) :**

సోమవారం రోజు దేవనకొండ మండలం అలారుదిన్నె గ్రామం నందు నీటి ముంపుకి గురైన ప్రత్తి, టమోటా పంట పొలాలను ఏరు వాకా కేంద్రం - కర్నూల్ శాస్త్రవేత్త శ్రీమతి సుజాత మేడం మరియు కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి డైరెక్టర్ రాఘవేంద్ర మండల వ్యవసాయ అధికారి సి హెచ్ సురేష్ బాబు ఆధ్వర్యంలో పంట పొలాలను పరిశీలించడం జరిగింది. నివారణ చర్యలు ప్రత్తి నీటిముంపుకు గురైనప్పుడు పిందెలు కాయలు రాలిపోవడం, ఆకులు ఎర్రబారడం, వడిపోవడం జరుగుతుందని, నీటి ముంపుకు గురైనప్పుడు మురుగు నీటిని తీసివేయడంతో పాటుగా, ఎండగా ఉన్న సమయంలో పోటాషియం నైట్రేట్ 5 గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా 10 గ్రా యూరియాని లీటర్ నీటిలొ కలుపుకొని వారం రోజుల వ్యవధిలో మార్చి మార్చి పిచికారీ చేసుకోవాలి. తర్వాత ఎకరానికి 30 కిలోల యూరియా, 20 కిలోల పోటాష్ ఎరువులను పైపాటిగా వేసుకోవాలని, తర్వాత అంతర సేద్యం చేసుకోవాలి. దీని వల్ల పొలం త్వరగా ఆరడంతో పాటు, వేరు వ్యవస్థకు ఆక్సిజన్ లభ్యమవుతుంది. ఇటువంటి వాతావరణ పరిస్థితుల్లో వేరు కుళ్ళు తెగులు, కాయ కుళ్ళు తెగులు ఎక్కువగా ఆశించి పంటలకు నష్టాన్ని కలుగజేస్తాయి. కనుక వేరుకుళ్ళు తెగులు నివారణకు పొలంలో నీరు తీసివేసిన తర్వాత 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ ఒక లీటర్ నీటిలో కలుపుకొని తెగులు సోకిన పాదుల చుట్టూ వేరు తడిచేలా పోయాలి. కాయ కుళ్ళు తెగులు నివారణకు ఒక లీటర్ నీటికి 100 మిల్లి గ్రాముల స్ట్రెప్టోసైక్లినం 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపి 2-3 సార్లు పిచికారీ చేసుకోవాలి అలాగే మేగ్నెషియం లోపం ఉన్న పొలాల నందు మేగ్నెషియం సెల్ఫేట్ 5 గ్రాములు /లీటర్ నీటి కలిపి పిచికారీ చేసుకోవలెను. టమోటా పంట ను పరిశీలించగా అక్కడక్కడా కాయ ల పైన నల్లటి మచ్చలు బాక్టీరియా స్పాట్ తెగులు కనిపించడం జరిగింది వీటి నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ మరియు కసుగా మైసిన్ 1.5 గ్రా/లీటర్ లేదా కాపర్ హైడ్రా ఆక్సిడ్ 2గ్రామ /లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవలెను. ఈ కార్యకమం నందు ఏ ఓ సురేష్ బాబు, ఏ ఈ ఓ జయరాం మరియు రైతులు పాల్గొన్నారు.

# వరద వద్రుత్తికి నీట మునిగిన పంట పొలాలు

**వ్యవసాయ అధికారి నిద్రమత్తు వీడాలి**

**పంట పొలాలను పర్యవేక్షించాలన్న రైతులు**

**నష్ట పరిహారం చెల్లించాలి**



**పెబ్బేరు/వనపర్తి, సెప్టెంబర్ 02 ( పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు ఉమ్మడి మండల పరిధిలోగత నాలుగు రోజులుగా కురుస్తున్న కుండ పోతా వర్షాలకు, వరద ఉ ధృత్తికి కృష్ణానది పరీవాహాక ప్రాంత పంట పొలాలు నీట మునిగాయి. మండలంలోని నదీపరివాహాక ప్రాంతాలైనటువంటి రంగాపురం, పెంచికలపాడు, గుమ్మడం, యాపర్ల తదితర గ్రామాలలోని పంట పొలాలు నీటమునిగాయి.వరినారుమడులు, కూరగాయల పంటల్లో నీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.రంగాపురం పుష్కరఘాట్ కృష్ణానది నీటి ఉధృతి,మరింత పెరుగుతుండడంతో నదీ పరీవాహక రైతులు పొలాల్లోనే నీరు తగ్గడానికి ఎక్కువ సమయం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీట మునిగిన పంట పొలాలు పర్యవేక్షించని వ్యవసాయాదికారి, అదేవిధంగా పేబ్బేరు పట్టణ,మండల పరిధిలో వాగులు పొంగడంతో వాగులు సమీపాన ఉన్న వరి చేలు ముంపుకు గురి కావడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు.పలుచోట్ల వర్షాలకు కంది పంట వేరుశనగ వరి పంటలు నీట మునిగాయి.ఇట్టి పొలాలను పేబ్బేరు మండల వ్యవసాయాదికారి కార్యాలయానికి అంకితమై పోవడంతో.నీట మునిగిన పొలాలను విచారించి అట్టి పొలాలకు నష్ట పరిహారం చెల్లించె విదంగా సాయపడాలని రైతులు కోరుతున్నారు.ఇప్పటికైనా వ్యవసాయాదికారి నిద్ర మత్తు వదిలి రైతుల సమస్యలను చూడాలని కోరుతున్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం... కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్..





### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 96 ఫిర్యాదులు..

**కర్నూలు, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో జి.బిందు మాధవ్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 96 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని...**

1) కర్నూలు సచివాలయం లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి కర్నూలు , తాండ్రపాడు కు చెందిన మహేశ్వరెడ్డి అనే వ్యక్తి రూ. 5 లక్షలు తీసుకొని మోసం చేశాడని తుగ్గలి మండలం ,మారెల్ల గ్రామానికి చెందిన లక్ష్మన్న ఫిర్యాదు చేశారు.

2) మధుబాబు అను వ్యక్తి మా పొలాన్ని ఆన్ లైన్ చేసి, పాస్ బుక్ ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేశాడని కోడుమూరు , కొండపేటకు చెందిన కాశిం సాహెచ్ ఫిర్యాదు చేశారు.

3) కుమారుడు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని చర్యలు తీసుకోవాలని కర్నూలు కు చెందిన లక్ష్మీదేవి ఫిర్యాదు చేశారు.

4) మా అనుమతి లేకుండా ఎటువంటి సమాచారం , నోటీసు ఇవ్వకుండా పూర్వీకుల నుండి ఉన్న పశువుల పాక రాతి గోడను జెసిబి తో దౌర్జన్యంగా ధ్వంసం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని ఆస్పరి మండలం, కారుమంచి గ్రామానికి చెందిన తిక్క నాగప్ప ఫిర్యాదు చేశారు.

5) గూడురు, చనుగొండ్ల గ్రామంలోని మా 3 ఎకరాలలో సాగు చేసిన కందిపంటను గొర్రెలతో మేపి పంట నష్టం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, స్టాంటన్ పురం కు చెందిన ఆనంద్ కుమార్ ఫిర్యాదు చేశారు.

6) లక్ష్మీపురం గ్రామ శివారులోని 2 ఎకరాల 76 సెంట్ల భూమిని సర్వేయర్ కొలచి హద్దులు పాతితే, ప్రక్క పొలం వారు హద్దులు జరిపి గొడవలు సృష్టిస్తున్నారని వారి పై చర్యలు తీసుకోవాలని డోన్ కు చెందిన నవీన్ కుమార్ ఫిర్యాదు చేశారు.

7) నా భర్త, అత్త లు కలిసి నా పుట్టింటి నుండి అదనపు కట్నం తీసుకురావాలని నన్ను వేధింపులకు గురి చేస్తున్నారని పిల్లలకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని కర్నూలు బుధవారపేటకు చెందిన పార్వతి ఫిర్యాదు చేశారు.

8) విత్తనం వేసిన పొలం ను దౌర్జన్యంగా ట్రాక్టర్ తో దున్నించిన వారి పై చర్యలు తీసుకోవాలని సి. బెళగల్ కు చెందిన గోవిందమ్మ ఫిర్యాదు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ శివశంకర్, ఎస్సై పెద్దయ్య నాయుడు పాల్గొన్నారు.

## వినాయక కమిటీ సభ్యులతో మీటింగ్




**ఆలూరు, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

సోమవారం ఆలూరు నియోజకవర్గం లోని ఈ నెల7 తేదీన వినాయక పండగ సందర్భంగా వినాయక కమిటీ సభ్యులతో పత్తికొండ డివిజన్ డిఎస్పి వెంకటరామయ్య సమావేశం ఏర్పాటు చేసినారు ముందుగా వినాయక విగ్రహాలను కూర్చో పెట్టేవారు సింగల్ విండో విధానం ద్వారా అనుమతి తీసుకొని విగ్రహాలను పురవీధుల్లో కూర్చోబెట్టాలి అని అన్నారు. తరువాత ఈ సమావేశంలో అన్ని కులాల వారిని వినాయక కమిటీ మెంబర్లను పిలిపించి వారితో సమావేశం ఏర్పాటు చేసినారు ఈ సమావేశంలో డి.ఎస్.పి వెంకటరామయ్య మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లోని ప్రజలు అందరూ వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా పండగను జరుపుకోవాలని అన్నారు ఎటువంటి అల్లర్లకు పాల్పడిన వారిపై కఠినంగా శిక్షిస్తామని సూచించారు. ఈ కమిటీ మీటింగ్లో ఎమ్మార్వో మరియు ఎంపీడీవో మరియు ఇతర శాఖలు చెందిన అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


## మహానేతకు పూలమాల వేసి నివాళి అర్పించిన నేతలు



**ఆలూరు/హొళగుంద, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

హొళగుంద మండల కేంద్రం ఎమ్మెల్యే వీరుపాక్షి అన్న ఆదేశాల మేరుకు ప్రియతమా నేత మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్బంగా కన్వీనర్ షాపివుల్లా శేషప్ప ఎంపీపీ ఈసా కో కన్వీనర్ రవి పూలమాల వేసి నివాళి ఆర్పించారు యువ నేత యస్ కె గిరి మాట్లాడుతూ దేశం లో అన్ని రాష్ట్రమలకు సంక్షేమ పథకాలు చూపించిన మహనీయుడు ఆరోగ్యశ్రీ 108 పీజు రియామెంబర్స్మెంట్ ఇలాంటి అనేక పథకాలు ఎప్పటికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు మరవని మహా నేత అన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ హనుమప్ప కేంచప్ప ఎంపీటీసీలు మల్లికార్జున మల్లయ్య షేక్షవలి రమేష్ శివన్న సర్పంచ్ పంపపతి కృష్ణ మఠం మహేష్ రామ తుల్లా సోమిరెడ్డి సిద్దప్ప శేఖర్ ఈరన్న బాషా దేవన్న సవరప్పా రంగస్వామి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోండి




**నందికొట్కూరు, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

నందికొట్కూరు పట్టణం ఎంపీడీవో కార్యాలయం నందు నియోజకవర్గ మండల స్థాయి అధికారుల సమావేశంలో పాల్గొని ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అందరూ తగిన జాగ్రత్తలు వహించేలా ప్రజలను అప్రమత్తం చేయాలని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య సూచించారు.




# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**ప్యాపిలి, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ప్రతిమను త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఏనుగుమర్రి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణ భగవానుడు ఊరేగింపు కార్యక్రమం తో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ముగిశాయి, త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఏనుగుమర్రి కమిటీ ఆధ్వర్యంలో గ్రామం లోని రామాలయం దేవాలయం దగ్గర వేదిక నిర్మించి శ్రీకృష్ణుడి ప్రతిమ ను కొలువు తీర్చారు స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు, భగవద్గీత శ్లోక పారాయణం చేసి 6వ రోజు సోమవారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది. ఊరేగింపు, జన్మాష్టమి ఉద్దేశ్యం దేవుడే మనిషిగా అవతరించి మనిషి జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము. అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు. ఆయనను మాత్రమే అందరూ దైవంగా గుర్తించాలి అని, కృష్ణుడు పౌర్ణమి అమావాస్య లకి మధ్య అష్టమితిథి లో పుట్టి జ్ఞాన అజ్ఞానములకు వారధిగా ఉన్నాడనీ, ఊరిలోని



వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరు (ఊరేగింపు) కార్యక్రమం చేస్తు న్నట్లు ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రైల్వే ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ అధికారి, రాష్ట్ర గొర్రెల పెంపకం దారుల అధ్యక్షుడు చంద్రపల్లి నాగేశ్వరావు యాదవ్, మర్రి రమణ, ఆలా మోహన్ రెడ్డి పాల్గొని పల్లకీ మోశారు.కార్యక్రమంలో లిత్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక ఏనుగు మర్రి కమిటీ అధ్యక్షులు, సభ్యులు కృష్ణ లి, మల్లేశ్వరయ్య, జె అంజి, లక్ష్మి నారాయణ రెడ్డి, ఎ.సుధాకర్, కె.సుధాకర్,. రమేష్ , సురేష్, అంజి, శివ జిల్లా నుండి పలు ప్రబోధ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## గరకిపాడు వద్ద కొట్టుకుపోయిన రహదారి

**కిలోమీటర్ల మేర నిలిచిపోయిన లారీలు**

**సూర్యాపేట,సెప్టెంబర్ 2(పీపుల్స్ మోటివేషన్): సూర్యాపేట జిల్లా కోదాడ బైపాస్ వద్ద భారీగా సరకు లారీలు నిలిచిపోయాయి. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై 3 కిలోమీటర్ల మేర ఆగిపోయాయి. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గరికపాడు వద్ద జాతీయ రహదారి కొట్టుకుపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. మరోమార్గం లేక ఆ వాహనాల డ్రైవర్లంతా పడిగాపులు కాస్తున్నారు. వారంతా రహదారిపైనే భోజనం చేస్తున్నారు. కోదాడకు చేరుకున్న వాహనాలను పోలీసులు మిర్యాలగూడ వైపునకు మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు. వాహనదారులు కోదాడ వైపు రావద్దని కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.**

## భారీ వర్షాలతో పలు రూట్లలో బస్సుల రద్దు

**హైదరాబాద్,సెప్టెంబర్ 2(పీపుల్స్ మోటివేషన్):**

భారీవర్షాల కారణంగా టీజీఎస్ ఆర్టీసీ తెలుగు రాష్టాల్లో పలుచోట్ల బస్సులను రద్దు చేసింది. ఆదివారం రాత్రి వరకు 877, సోమవారం ఉదయం నుంచి 570 కలిపి 1400కు పైగా బస్సులను రద్దు చేసింది. ముఖ్యంగా ఖమ్మం, విజయవాడ, మహబూబాబాద్ వైపుగా వెళ్లే రోడ్లన్నీ జలమయం కావడంతో ఆయా మార్గాల్లో బస్సులను పూర్తిగా రద్దు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. వరద ఉధృతి తగ్గిన తర్వాత మళ్లీ నడుపుతామని చెప్పారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే బస్సులను గుంటూరు మీదుగా దారి మళ్లించినట్లు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు యథావిధిగా బస్సులను నడుపుతున్నట్లు వివరించారు. వరద ప్రవాహం వల్ల వికారాబాద్‌లో 212 బస్సులకు బదులు 50 మాత్రమే నడుపుతున్నట్లు రంగారెడ్డి ఆర్ఎం శ్రీలత తెలిపారు. సోమవారం ఉదయం నుంచి 570 బస్సులను రద్దు చేశారు. ముఖ్యంగా ఖమ్మం, విజయవాడ , మహబూబ్‌బాద్ వైపుగా వెళ్ళే రోడ్లన్నీ జలమయం అవ్వడంతో బస్సు రూట్‌లను? పూర్తిగా బంద్ చేశారు. వరద ఉధృతి తగ్గిన తర్వాత మళ్ళీ బస్సులను నడుపుతామని ఆర్టీసీ అధికారులు అంటున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే బస్సులను గుంటూరు మీదుగా దారిమళ్లించారు.ఖమ్మం జిల్లాకు యథావిధిగా బస్సులను ఆర్టీసీ నడుపుతోంది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । సెప్టెంబర్ । 3 । 2024



# అపజయాలకు బెదరక విజయాలుగా మలుచుకున్న రియల్ పొలిటికల్ లీడర్ కొణిదెల పవన్ కల్యాణ్





ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి

**డోన్, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ పట్టణంలోని జనసేన పార్టీ నాయకులు ఆలా మోహన్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బ్రహ్మం ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు రంగరంగ వైభవంగా జరిగినది. జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డోన్ ఎమ్మెల్యేకోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో అభిమానుల నడుమ భారీ కేక్ కోసి జనసేన పార్టీ నాయకులు బిజెపి నాయకులు టిడిపి నాయకులు, యువ కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాయి శ్రీ విద్యా సంస్థల అధినేత మర్రి రమణ, కటారుకొండ మర్రి వెంకటేశ్వర్ రెడ్డి,అరటిపండ్ల మహేష్, చంద్రపల్లి నాగేశ్వరరావు యాదవ్ , జలదుర్గం ఆర్ ఈ నాగరాజు గౌడ్ , చంద్రపల్లి లక్ష్మీనారాయణ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్రికే హరికిషన్ సమక్షంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డిలిమాట్లాడుతూ.. సెప్టెంబర్ మాసం అంటే వెంటనే గుర్తొచ్చేది మానవత్వానికి మారుపేరు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు. తన రాజకీయ జీవితంలో ఎన్నో కష్ట, నష్టాలను చవిచూసి బెదరక సమస్యలకు ఎదురొడ్డి.. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న వ్యక్తి జన సేనాని అంటూ .. ఓటమి ఎదురైనా.. అది అనుభవంగా భావించి విజయ బావుటాను ఎగురవేయటం కోసం అందరిలో ఒకడిగా, ముందుకు సాగి.. ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతూ, వారి నుండి విశ్వాసాన్ని చురగొన్న నాయకుల్లో పవన్ కళ్యాణ్ ఒకరు. ప్రజాసేవకు అంకితమవ్వాలనే లక్ష్యంతో జనసేన పార్టీని స్థాపించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, బీజేపీతో కలిసి పోటీచేసిన జనసేన వంద శాతం స్ట్రైక్ రేట్తో విజయం సాధించటమే గాక దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన యువ రాజకీయ నాయకుడని కొనియాడారు. ఈ విజయం వెనుక పవన్ కళ్యాణ్ కఠోర శ్రమ దాగి ఉంది. సోమవారం పవన్ కళ్యాణ్ 55 సంవత్సరాలు పూర్తిచేసుకుని 56వ వడిలోకి అడుగుపెట్టబోతున్నారు. ఇప్పటివరకు ఓ సినీస్టార్గా పవన్ జరుపుకున్న పుట్టినరోజులు ఒక ఎత్తైతే.. ఈ పుట్టినరోజు ఆయనకే కాదు.. పవన్ అభిమానులతో పాటు జనసైనికులకు ఎంతో ప్రత్యేకం. ఓ సక్సెస్ఫుల్ రాజకీయనాయకుడిగా, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్న పవన్ కళ్యాణ్ 56వ పుట్టినరోజు సందర్భంగా తన సినీ, రాజకీయ జీవితంలో మొక్కవోని దీక్షయే అతని గుండె ధైర్యం అంటూ. అభిమానులకు ఆయన పిలుపే గుండె ధైర్యం అన్నారు.. ప్రశ్నించే గొంతుక.. అక్రమార్కుల గుండెల్లో దడ.. సామాన్యుడికి అపన్న హస్తం, కష్టంలో ఉన్న వారి కోసం ఎంత వరకైనా తెగించే తత్వం. ఓటములకు కుంగిపోయి.. విజయాలకు పొంగిపోయే వ్యక్తిత్వం కాదు. సమాజం కోసం నిరంతర ఆలోచన.. తన ప్రజల కోసం ఏదైనా చేయాలనే తపన.. అధికారం ఉన్నా.. లేకపోయినా ఒకటే మనస్థత్వం. పేదవాడి బతుకు బాగుండాలనే ఆలోచన ఒక్కటే పవన్ మదిలో మెదులుతూ ఉంటుంది. సినిమాల్లో అయినా.. రాజకీయాల్లో అయినా పవన్ కళ్యాణ్ ప్రత్యేక స్థానం. చిన్నతనం నుంచి ఎన్నో కష్ట. నష్టాలను చూశారు. తన ఎదుగుదలలో ఎన్నో అవజయాలు వలకరించాయి.. అయినా సరే నిరుత్సాహవడలేదు. పరాజయాలను అనుభవ పాఠాలుగా మల్చుకుని ముందుకు సాగారు.. ఈ ప్రయాణంలో ఎన్నో వెక్కిరింతలు.. మరెన్నో అవమానాలు.. వాటన్నింటిని ఎంతో సహనంగా భరించారు.. ప్రజల కోసం ఒకరోజు వస్తుందనే ఆశాభావంతో ముందుకు కదిలారు. 2024 సార్వత్రిక ఎన్నికల రూపంలో ఆ సమయం వచ్చింది. ఎవరూ ఊహించని విధంగా పవన్ కళ్యాణ్ పార్టీ జనసేన వంద శాతం స్ట్రైక్ రేటు సాధించింది. కొన్ని దశాబ్దాలుగా పవన్ కళ్యాణ్ను హేళన చేసిన వ్యక్తులే శభాష్ అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. చంద్ర పల్లి నాగేశ్వరావు యాదవ్ మాట్లాడుతూ...అధికారంలో ఉన్నామని అహంకారం లేదు. పదవి ఉందని పొగరు లేదు. ప్రజలు ఇచ్చిన అధికారంతో సామాన్యుడిజీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పమే పవన్ ముందు కనిపిస్తోంది. రెండు నెలల కాలంలోనే గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖలో సంస్కరణలకు శ్రీకారం చుట్టి.. ప్రజల మనన్నలు పొందుతున్న నిజమైన ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్.. ప్రజలే అతడి సైన్యం. ప్రజలకు ఇచ్చిన మాట కోసం నిలబడే వ్యక్తిత్వం, సమస్య ఉందన్న అంటే నీకు నేను తోడుగా ఉంటానంటూ.. సమస్య నుంచి విముక్తిడిని చేసే వరకు విశ్రమించని నాయకుడు పవన్ కళ్యాణ్అని కొనియాడారు. మర్రి రమణ మాట్లాడుతూ కొణిదెల మెగాస్టార్ తమ్ముడు కొనిదెల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాల్లోనే కాదు.. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనూ పవన్ కళ్యాణ్ అంటే ఓ బ్రాండ్.. ప్రజల నుంచి పైసా ఆశించని నాయకుడు తన సంపాదనను ప్రజల కోసం పెట్టే ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్, ఐదేళ్ల క్రితం పోటీచేసిన రెండు స్థానాల్లో ఓడిపోయినా నిరాశవడలేదు. రాజకీయాలకు పనికిరావంటే వెనకడుగు వేయలేదు. ప్రజల కోసం ప్రశ్నించే గొంతుకనంటూ ముందడుగు వేశారు. ఐదేళ్లు తిరిగేసరికి.. తాను నమ్మిన ప్రజలే ఘన విజయాన్ని అందించారు. దేశ రాజకీయాల్లో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్నారు. పవన్ కళ్యాణ్, దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేకంగా అభిమానించే వ్యక్తుల్లో పవన్ ఒకరు. ఆయన నీతి, నిజాయితీ, పట్టుదల, సంకల్ప బలం.. ఇవ్వన్నీ కలగలిపి పవన్ కళ్యాణ్ను సినిమాల్లోనే కాదు.. రాజకీయాల్లోనూ రియల్ హీరోను చేశాయి. ప్రతి పనిలో ప్రజాకోణము పవన్ కళ్యాణ్ ఏ పని చేసినా ప్రజాకోణం ప్రతిబింబిస్తుంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఏం చేయాలో నిరంతరం ఆలోచించే ఆధునిక రాజకీయ నాయకుడు జనసేనాని, ప్రజల సమస్యలను పార్టీ అజెండాగా మార్చుకున్న నాయకుడు. ప్రభుత్వం అంటే అధికారాన్ని చలాయించడం కాదు.. ప్రజలకు జవాబుదారీలా ఉండే వ్యవస్థ అని చెప్పడంతో పాటు.. చేతల్లో చూపించిన వ్యక్తి పవన్ కళ్యాణ్, సమస్యలను ప్రస్తావించడం కాదు.. సమస్యకు పరిష్కారం చూపించేవరకు నిద్రపోని వ్యక్తి పవన్. ఉద్దానం సమస్య ఉందని చెప్పి ఊరుకోలేదు. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేసిన నిజమైన నాయకుడు పవన్అన్నారు. అలా మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయి వైద్యబృందాన్ని ఈ ప్రాంతానికి తీసుకొచ్చి, ఇక్కడి సమస్యలపై అధ్యయనం చేయించి.. ప్రభుత్వాన్ని కదిలించిన నాయకుడు పవన్ కళ్యాణ్, రాజకీయ కక్షతో ఇప్పటం ప్రజల ఇళ్లను జగన్ ప్రభుత్వం కూలిస్తే వారికి అండగా ఉంటానంటూ కుటుంబానికి లక్ష రూపాయిల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న పొలిటీషియన్ పవన్ కళ్యాణ్, ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు తన సొంత డబ్బులతో ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయిల ఆర్థిక సాయం అందించిన నేత జనసేనాని, అందుకే పవన్ ఏమి చేసినా వెరీ స్పెషల్, నేటి రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడు జనసేనాని అంటూఆవేదన వ్యక్తం చేశారు. డోన్ నియోజకవర్గం జనసేన పార్టీ కన్వీనర్ బ్రహ్మం రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తూ జనసేన పార్టీ కోసం ఎంతో కష్టపడి డోన్ నియోజకవర్గం లో సమూసితా స్థానాన్ని నెలకొల్పారు. ఇక కార్యక్రమంలో దాదాపుగా 1000 నుంచి 1500 మంది జనం పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు శుభ సందర్భంగా డోన్ పట్టణంలోని పురవీధుల్లో కళాశాలల దగ్గర, ప్రభుత్వ వైద్యశాల దగ్గరరోడ్లు ఇరుపక్కల చెట్లు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు బిజెపి నాయకులు టిడిపి నాయకులు ప్రతి ఒక్కరూపాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# హసీనాను బంగ్లాకు అప్పగించాల్సిందే

మరోమారు అక్కు వెళ్లగక్కిన బంగ్లాదేశ్

**ఢాకా,సెప్టెంబర్ 2(పీపుల్స్ మోటివేషన్):**

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించింది. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండీ తౌహిద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు. ఆమెను బంగ్లాకు అప్పగించాలని భారత్ను ఎన్నిసార్లు అడిగినా జవాబు లేదని అసహనం వ్యక్తంచేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్పైనే ఉందని వ్యాఖ్యానించారు. మా న్యాయవ్యవస్థ తలుచుకుంటే ఆమెను ఎలాగైనా తిరిగి తీసుకురావడానికి ప్రయత్నిస్తాము. మనకు భారత్తో వివిధ ఒప్పందాలు, చట్టపరమైన ప్రక్రియలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. హసీనా భారత్లో ఎక్కడ తలదాచుకున్నారనే విషయం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి తెలుసా అని మీడియా ప్రశ్నించడంతో 'ఆ విషయం భారత్ను అడగండి' అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. హసీనా ప్రభుత్వం చేపట్టిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు పెద్దఎత్తున నిరసనలు చేపట్టడంతో ఆమె దేశం వదిలి పారిపోయి, భారత్లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే బంగ్లాదేశ్ హసీనా, ఆమె బంధువుల దౌత్య పాస్పోర్ట్లను రద్దు చేసింది. భారత్తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల విషయంలో హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బీఎన్పీ (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) ఇప్పటికే తేల్చిచెప్పింది. ఈ విషయాన్ని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగీర్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆమెకు భారత్లోనే ఆశ్రయం కొనసాగితే భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. న్యూఢిల్లీతో బలమైన సంబంధాలను బీఎన్పీ కోరుకుంటోందని ఆయన తెలిపారు. హసీనా హయాంలో రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబసభ్యుల మరణాలకు హసీనానే కారణమని ఆరోపిస్తూ పలువురు ఫిర్యాదులు చేశారు. దీంతో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఆమెతో పాటు మాజీ మంత్రులు, అనుచరులపై పోలీసులు 31 కేసులు నమోదు చేశారు. మొత్తంగా హసీనా ప్రస్తుతం 53 కేసులు ఎదుర్కొంటున్నారు. వీటిలో 44 హత్య కేసులు, మారణహోమానికి సంబంధించి ఏడు కేసులతో పాటు బీఎన్పీ పార్టీ ఊరేగింపు సమయంలో చోటుచేసుకున్న ఘర్షణలో ఆమెపై దాడి కేసు నమోదయ్యింది.

## శిరివెళ్ళలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు..




**శిరివెళ్ళ సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

ఇరిగెల బ్రదర్స్ వీరాభిమాని జనసేన పార్టీ సీనియర్ నాయకులు పటాన్ ఇబ్రహీం ఖాన్ ఆధ్వర్యంలో... జనసేన పార్టీ అధినేత జనసేనాని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు శిరివెళ్ళలో ఘనంగా జరిగింది. జనసేన పార్టీ నాయకులు ఇరిగెల ప్రతాప్ రెడ్డి, ఇరిగెల భరత్ కుమార్ రెడ్డి మరియు ఇరిగెల జయోంద్ర రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి కేక్ కటింగ్ చేసి అనంతరం చెట్లు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి త్రీవంగా కష్ట పడ్డారని తెలిపారు. మన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కి మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శిరివెళ్ళ ఎస్సీ కాలనీలో జనసైనికులు ఏర్పాటు చేసిన కేక్ లకు కటింగ్ లు చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ తాహేరున్, పెసరాయి చాంద్ బాషా, పెద్ద బాలయ్య, నాగరాజు శెట్టి, తేజ, మాలి ఖాన్, షరీఫ్ ఖాన్,పి.నరేంద్ర బండెద్దుల ఖాదర్, జబీవుల్లా,నయూమ్ బాషా , పల్లె సాగర్,బాలు స్వామి,పచ్చర్ల రమణ యర్రగుంట్ల రఫీ తదితర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## అప్పుల బాధతో పి కోటకొండ రైతు ఆత్మహత్య..

**దేవనకొండ, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**



దేవనకొండ మండలం పీ.కోటకొండ గ్రామంలో ఎం.గిడ్డయ్య వయసు (36) అనే యువ పేద రైతు అప్పుల బాధతో సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. ఈయనకు కొడుకు, కూతురు సంతానం కలదు. 2 ఎకరాల సొంత పొలంతో పాటు 4 ఎకరాల పొలం కౌలుకు తీసుకొని సాగు చేసేవారు. అప్పులు చేసి సాగు చేసినా పంటలు అంతంత మాత్రమే రావడంతో , పంటలపై పెట్టిన పెట్టుబడులు కుడా చేతికి రాకపోవడంతో వ్యవసాయం కోసం చేసిన అప్పులను తీర్చే మార్గం తెలియక ఆత్మహత్య చేసుకున్నాడనీ కుటుంబ సభ్యులు తెలిపారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా గొప్పది



**దేవనకొండ, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల కేంద్రంలోని ఎర్రకోటి కాలనీలో వెలసిన శ్రీ శంకర దేవాలయం నందు ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మల్లన్న ఆనంద్ కుమార్ తెలియజేశారు. శ్రీ శంకర్ దేవాలయం నందు గడచిన మూడు సంవత్సరాలుగా ప్రతి అమావాస్యకు ఒక భక్తాదుడు చొప్పున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది. ఇందులో భాగంగానే ఈ అమావాస్యను పురస్కరించుకొని గ్రామానికి చెందిన వల్ల ప్రమోద్ కుమార్ శెట్టి సాయి ప్రకాశ్ వారి కుటుంబం సభ్యులు సహకారంతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది అనేక దానాలు ఉన్నప్పటికీ అన్నదానం అనేది మహా గొప్పదని ఇందులో అమావాస్య సందర్భంగా అన్నదానం చేయడం అనేది వారి కుటుంబాలకు ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలు కలుగుతాయని ఆ పరమశివుడి ఆశీస్సులు చల్లగా ఉంటాయని దృఢ సంకల్పం నమ్మకం తో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శివ స్వామి భక్త బృందం సభ్యులు కూడా పాల్గొంటూ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీరితోపాటు గ్రామంలోని పలువురు పరమశివుడి శ్రీ శంకర్ దేవ స్వామి వారి భక్తాదులు సైతం యొక్క కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేస్తున్నారు వారందరికీ కూడా ఆ పరమశివుడు ఆశీస్సులు ఉండాలని కోరుతూ ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బోబ్బె మల్లికార్జున ,శ్రీనివాసులు ,పురుషోత్తం రెడ్డి ,రాజు , తుమ్మ వెంకటేష్ నాగేంద్ర, నెట్టికల్లు, బడేశాబ్ సత్యం,చెన్నప్ప తలారి రాముడు, నరేంద్ర, సంపు మురళీ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## ఎమ్మార్వోకీ వినతి పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్





**శ్రీరంగాపూర్/ వనపర్తి, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీరంగసముద్రం రిజర్వాయర్ కు అధిక ఫ్లడ్ వచ్చిన సమయంలో తప్పనిసరి పరిస్థితిలో గేట్లు ఎత్తవలసిన ఉన్నది కనుక రిజర్వాయర్ కింద ఉన్న పంట పొలాలు నీటిలో మునిగి పంటలు కొట్టుకపోతునందున రైతులు నష్టపోతున్నారు. కనుక ఇలాంటి నష్టాన్ని నివారించడానికి గతంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము ఏడుగురు సభ్యుల కమిటీ రిపోర్ట్ ఆధారంగా రైతులకు హద్దులు నిర్ణయించి గైడు వాల్ నిర్మించి శాశ్వత పరిష్కారం చూయించి రైతులకు న్యాయం చేయాలని శ్రీరంగాపురం ఎమ్మార్వో గారికి వనపర్తి జిల్లా డీసీసీ అధ్యక్షులు మరియు శ్రీరాంగాపూర్ మండల ఎక్స్ జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో తెలుగు విష్ణు, రామచందర్, గోవిందు, మద్దిలేటి,పి. శ్రీనివాసులు రామరాజు, రైతు సంఘం అధ్యక్షులు రాములు, బహుజన రమేష్, సోషల్ మీడియా సోప్పరి రమేష్, సురేష్, ట్రాక్టర్ బీసన్న, విజయ్ శేర్ పల్లి ఈశ్వరన్న, శీను, గోకరన్న, శ్రీ రంగాపురం మరియు శేరుపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్బంగా బ్లడ్ క్యాంప్ నిర్వహించిన ప్రభాకర్



**నందికొట్కూరు, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

సోమవారం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ అభిమాని గుడిపాడు ప్రభాకర్ రక్తదానం చేయడం జరిగింది.ఇలా గడచిన కొన్ని సంవత్సరాల నుండి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేస్తున్న జనసేన నాయకులకు జన సైనికులకు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్బంగా రక్తదాన శిబిరం మొక్కలు నాటే కార్యక్రమం

**నందికొట్కూరు, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు, సినీ నటులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా నందికొట్కూరు పట్టణం డిగ్రీ కాలేజ్ నందు జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం మరియు మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య మరియు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే కోట్ల గారికి కాపు కళ్యాణ భవన శిలాఫలక ఆత్మఘోష





**డోన్, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ పట్టణం శివారులోని దొరపల్లి గ్రామ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసిన కాపు కళ్యాణ మండపం.... భవన నిర్మాణ శంకుస్థాపన శిలాఫలకం తన గోడు వినమంటూ, తనను కనమంటూ విధర విచార మదనంతో ఆ శిలాఫలకం తన ఆత్మఘోషను ఇలా విలపిస్తోంది. అయ్యా! కాపు కళ్యాణ మండపమంటూ కళ్ళు కాయలు గాచేలా ఎదురుచూస్తూ ప్రకటించిన మూడు సంవత్సరాలకు ఆఘమేఘాల మీద అట్టహాసంగా భవన నిర్మాణమంటూ అని నన్ను అప్పటి టీడీపీ ప్రభుత్వంలో 2019 జనవరి నెలలో సాయి పంక్షన్ హాల్ నందు వైస్సార్సీపీ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్ర నాథ్ కాపులకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం వచ్చిన వెంటనే మూడు కోట్ల రూపాయలతో కాపు భవన ఏర్పాటు చేస్తానన్న మాటకు గెలిచి వైస్సార్సీపీ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా 2023నవంబర్ నెలలో శంకుస్థాపన చేశారు. అప్పటి నుండి నేటికినీ నన్ను ఇలాగే ఒంటరిగా ఏకాకిగా ఎవరూ లేని అనాధగా వదిలి పెట్టారు. ఉన్ననా లేక శిథిలమయ్యానా... అని కూడా ఈ అభాగ్యుని వైపు చూసే నాధుడే కరువయ్యాడు. దీంతో నా భవనం నిర్మించే యోగ్యుడు అగుపడక, నా మనోవేదన, గోడు ఎవరి చెప్పాలో తెలియక తీవ్ర ఆవేదన చెందుతున్నాను. కావు కమ్యూనిటీ హాలు, కాపు సంఘ భవన నిర్మాణాన్ని నాటి నాయకులు, నేటి నాయకులు పట్టించుకోకపోవడం నా దురదృష్టకరంగా భావిస్తున్నాను. అందరి కష్టాన్ని కాపుగాసే మీరైనా కాపు కళ్యాణ మండపానికి నేటి ఈ మన ప్రభుత్వంలో నాపై మీ చల్లని చూపును ప్రసరింపజేసి తమరు జేయు అభివృద్ధిలో నాకు కాస్త ప్రాధాన్యతను ఇచ్చి నా భవనం కూడా పూర్తి చేయండి మహాప్రభో: ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కనుక నా భవనం కూడా మీ హయంలో పూర్తి చేస్తారని ఎంతో ఆశతో ఉన్నాను. ప్రస్తుత మన సీఎం చంద్రబాబు, మన కాపు సామాజిక ఆ సమయంలో తల్లడిల్లిపోయా : యోధాను యోధులు కాపు కళ్యాణ మండపం నిర్మాణం గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరంకాపు సామాజిక వర్గం పట్ల అత్యంత సానుకూల వైఖరితో ఉన్నందున ఇప్పుడు కావాలంటే మూడు కోట్ల రూపాయలు నిధులైన అవలీలగా మంజూరు చేసేస్తారు అనే నమ్మకం నాకుంది. కావున కాపు కళ్యాణ మండపం భవనాన్ని మీ హయాంలోనే పూర్తిచేసి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మీ గోల్డెన్ హ్యాండ్ తో కలసి ప్రారంభించి నన్ను ఆనందింప చేస్తారని మనసా.. వాచా.. కోరి మీ పాదాభివందనం చేసుకుంటున్నాను..

**ఇట్లు.. మీ.. డోన్ కాపు కళ్యాణ మండపం శంకుస్థాపన శిలాఫలకం ఆత్మను.**

# ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు





పలు కార్యక్రమాలు నిర్వహించిన జనసేన పార్టీ నాయకులు

**యు.కొత్తపల్లి/పిఠాపురం, సెప్టెంబర్ 02 (పీపుల్స్ మోటివేషన్):-**

మండలంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు జనసేన పార్టీ నాయకులు యు కొత్తపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు ఉప్పాడ సాసా రెస్టారెంట్ కి ఎదురుగా ఉన్న రోడ్డుకు కొత్త సిసి రోడ్డు నిమిత్తం శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ మరియు ఎమ్మెల్సీ పిడుగు హరి ప్రసాద్ పాల్గొన్నారు అదేవిధంగా ఉప్పాడ బీచ్ రోడ్ సముద్రం తీరం వద్ద మొరాలశెట్టి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో బీచ్ క్లీన్ ఆఫ్ ప్రోగ్రాం నిర్వహించారు ఇందులో భాగంగా చెత్తాచెదారాన్ని తొలగించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు. మూలపేట గ్రామంలో జనసేన పార్టీ నాయకులు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీ కిరణ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పాల్గొని కేక్ కట్ చేశారు. కొత్త మూలపేట ఎస్సీ జడ్ గ్రామంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా తెలగంశెట్టి మాట్లాడుతు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉదయం నుండి పలు కార్యక్రమాలు నిర్వహించామని ఆయన మన పిఠాపురం నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని అదేవిధంగా పిఠాపురం నియోజకవర్గం ప్రజల తరఫున ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు అంతకుముందు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాయకులు నాటారు . ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, , డాక్టర్ జ్యోతుల శ్రీనివాసరావు, ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి మేరీ జాన్ ,పిల్లా శివ శంకర్, వాద్రా ధన బాబు, వంకా కొండబాబు సీతయ్య కాపు, సాన నాగు, గంటా విజయ్ కుమార్ , మచ్చ అప్పాజీ , వడ్డీ రాజేశ్వరరావు ,మతక సూర్యచంద్ర ,నిమ్మ సుబ్బారావు ,గంగబాబు ,శ్రీనివాసరావు ,విష్ణు ,వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు మండల రెవెన్యూ అధికారి జి. చిన్నారావు మండల అభివృద్ధి అధికారి పి. నారాయణరావు పిఠాపురం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ , కొత్తపల్లి ఎస్సై జి వెంకటేష్ , రెవెన్యూ సిబ్బంది పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation




# వరద ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన





















**మొదటి పేజీ తరువాయి**

హోటళ్లలోనే ఉంచాలని ఆదేశించారు. బాధితుల కోసం కల్యాణ మండపాలు, ఇతర కేంద్రాలు సిద్ధం చేయాలన్నారు. మొత్తం 47 కేంద్రాలు గుర్తించామని సీఎంకు అధికారులు వివరించారు. ఉదయం 8 గంటల కల్లా ఎంత మందికి ఆహారం అందించారని సీఎం ఆరా తీశారు. సుమారు లక్షన్నర మంది వరకు ఆహార పంపిణీ జరిగిందని అధికారులు తెలిపారు. విపత్తు సమయంలో వరద బాధితులు తీసుకునే తాగునీరు ఎంతో ముఖ్యమని చంద్రబాబు చెప్పారు. అందుబాటులో ఉన్న మినరల్ వాటర్ వారి కోసమే కేటాయించాలని అన్నారు. కృష్ణానది కరకట్టపై వెంకటపాలెం వద్ద గండి పడే పరిస్థితిపై సీఎం ఆరా తీశారు. గండిని పూడ్చగలిగామని సీఎంకు అధికారులు వివరించారు. రాజధాని రైతులు స్వచ్ఛందంగా చూపిన చొరవను ముఖ్యమంత్రి అభినందించారు. కరకట్ట వెంట గండి పడే ప్రాంతాల గుర్తింపునకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలన్నారు. తనతో సహా అధికారులంతా బృందంగా ఏర్పడాలని స్పష్టం చేశారు. విజయవాడ సింగ్‌నగర్ ప్రాంతంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. జోరు వర్షంలో బోటు ఎక్కి సింగ్ నగర్ లోపలికి వెళ్లారు. దాదాపు వంతెనకు ఆనుకుని ప్రవహిస్తున్న వరద నీటిని సీఎం పరిశీలించారు. బాధితులకు ఉదయమే ఆహారం అందిందా? లేదా? అని చంద్రబాబు ఆరా తీశారు. ఆహారం, రక్షిత మంచి నీరు అందాయని బాధితులు ఆయనకు తెలిపారు. విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఉదయం అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన సీఎం.. ఆ తర్వాత సింగ్‌నగర్ ప్రాంతానికి వెళ్లారు. బోటులో వెళ్లి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించారు. అనంతరం కలెక్టరేట్‌కు వచ్చి మరోమారు సమీక్ష నిర్వహించి చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు ఆయన దిశానిర్దేశర చేశారు. ఆ తర్వాత మరోసారి కృష్ణలంక, జక్కంపూడి తదితర ప్రాంతాల్లో సీఎం పర్యటించారు. బాధితులతో మాట్లాడి ప్రభుత్వం తరఫున చేపట్టిన పునరావాస కార్యక్రమాలు, ఆహార పంపిణీపై ఆరా తీశారు. హెలికాప్టర్ల ద్వారా వరద బాధితులకు ఆహారం, నీళ్లు, పాలు అందజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో వరద పరిస్థితులపై మరోసారి ఆయన ఉన్నతాధికారులతో సమీక్షించారు. మూడుపూటలా బాధితులకు ఆహారం అందించాలన్నారు. చిన్నారులు, గర్భిణులను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. బోట్లు ఎక్కడెక్కడ తిరుగుతున్నాయో మ్యాపింగ్ చేయాలన్నారు. ఒకే ప్రాంతంలో కాకుండా మారుమూల ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. మధ్యాహ్నం కొంత మేరకు వరద ప్రవాహం తగ్గుతుందని అంచనా వేశారు. లంక గ్రామాల్లో సమస్యలపై అధికారులను అప్రమత్తం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అందరికీ సాయం అందుతుందని చంద్రబాబు తెలిపారు.

# వరదబాధితులకు తక్షణ ఆహారం,నీరు

**డ్రోన్ల ద్వారా సరఫరా చేసేలా చర్యలు**
**డ్రోన్ సర్వీసులపై సిఎం చంద్రబాబు పరిశీలన**
**తోణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు**
**సహాయక చర్యలను పర్యవేక్షించిన బాబు, లోకేశ్**





**అమరావతి,సెప్టెంబర్ 2(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గ్రామాల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వరద నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం.. వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేసింది. వరద ముంపుకు గురైన గ్రామాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఆహారం, నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకోసం డ్రోన్లను ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. డ్రోన్ల ద్వారా ఆహారాన్ని సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. లోతట్టు ప్రాంతాల్లో చిక్కుకుపోయిన వారికి డ్రోన్ల ద్వారా ఫుడ్ ప్యాకెట్లు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో డ్రోన్‌లను అధికారులు పరిశీలించారు. అలాగే ఫుడ్ బాస్కెట్స్ తీసుకెళ్లే విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. డ్రోన్ల ద్వారా ఫుడ్ డెలివరీ విధానాన్ని సీఎంకు ఐ అండ్ ఐ సెక్రటరీ సురేష్ కుమార్ వివరించారు. 8 నుంచి10 కేజీల వరకు ఫుడ్, మెడిసిన్, నీటిని డ్రోన్ల సరఫరా చేయొచ్చని సురేష్ కుమార్ తెలిపారు. డ్రోన్ల ద్వారా ఫుడ్ సరఫరాపై సుముఖత వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు ఎన్ని వీలుంటే అన్ని ఫుడ్ డెలివరీ డ్రోన్లను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. వరద సహాయ చర్యల కోసం నేవీ హెలీకాప్టర్లు రంగంలోకి దిగాయి. ఇప్పటి వరకు నేవీ నుంచి మూడు హెలీకాప్టర్లు వచ్చాయి. హకింగ్‌పేట ఎయిర్ బేస్ నుంచి మరో నాలుగు హెలీకాప్టర్లు బయలుదేరాయి. వరద ముంపు ప్రాంతాల్లో హెలీ కాప్టర్ల ద్వారా ఆహారం, మంచినీరు సరఫరాకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇప్పటి వరకు 2,97,500 మందికి ఆహారం, మంచినీరు అందజేశారు. నిరాశ్రయుల కోసం విజయవాడ నగరంలో 78 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా 17 చోట్ల రోడ్లు తెగిపోయాయి. దీంతో అధికార యంత్రాంగం పునరుద్ధరణకు చర్యలు చేపట్టింది. ప్రకాశం బ్యారేజీ నుంచి ప్రస్తుతం 11,41,276 క్యూసెక్కుల ప్రవాహం వచ్చిచేరుతోంది. వరద బాధితులకు ఆహారం, మంచినీరు పంపిణీ కార్యక్రమాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు నిమగ్నమయ్యాయి. మరోవైపు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎప్పటికప్పుడు వరద సహాయ చర్యలను పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలిస్తున్నారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి నారా లోకేశ్ తాజా పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. వరద అంచనా, బోట్ ఆపరేషన్, ఆహారం, తాగునీరు పంపిణీ, విద్యుత్ సరఫరాపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 109 బోట్ల ద్వారా ఆహారం, తాగునీటి సరఫరాతో పాటు బాధితుల తరలింపు కొనసాగుతోంది. వరద ప్రభావిత ప్రాంతాలైన సింగ్‌నగర్, రామలింగేశ్వర నగర్ తదితర ముంపు ప్రాంతాల నుంచి 15వేలకు పైగా నిరాశ్రయులను తరలించారు. భారీ వరద కారణంగా పనిచేయకుండా నిలిచిపోయిన సెల్ టవర్స్ సిగ్నల్స్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. విజయవాడలోని 49 ప్రాంతాల్లో 1,39,815 ఇళ్లకు నిలిచిపోయిన విద్యుత్ పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. ఈ సహాయక చర్యలకు సంబంధించి వివిధ ప్రభుత్వ విభాగాధిపతులకు బాధ్యతలు అప్పగించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని లోకేశ్ సమీక్షిస్తున్నారు. డ్రోన్ల సహకారంతో వరద ముంపు ప్రాంతాల్లో సమస్యలను గుర్తిస్తూ ఆదేశాలు ఇస్తున్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షల వెల్లువ


## నా సినిమాపై సెన్సార్ బోర్డు ఎమర్జెన్సీ

### అసహనం వ్యక్తంచేసిన కంగనా రనౌత్




కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'ఎమర్జెన్సీ'ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం తాజాగా మరోసారి వారం రోజులు వెనక్కి వెళ్లింది. సెప్టెంబర్ 6న ప్రేక్షకుల ముందుకురావాల్సిన ఈ చిత్రం మరికొన్ని రోజులు ఆలస్యం కానుంది. ఈ సినిమాపై సెన్సార్ బోర్డు కొన్ని అభ్యంతరాలు చెప్పినట్లు తెలుస్తోంది. తాజాగా దీనిపై కంగనా స్పందించారు. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ అసహనం వ్యక్తంచేశారు. 'నా సినిమాపై కూడా ఎర్జెన్సీ విధించారు. ఇది చాలా విచారకరమైన పరిస్థితి. నేను నిరాశకు గురయ్యాను' అని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇక సెన్సార్ బోర్డ్‌ను విమర్శిస్తూ.. ఓటీటీలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'దేశంలోని చట్టం ఏంటంటే.. ఓటీటీలో అయితే ఎటువంటి సెన్సార్ ఉండదు. అనూహ్యమైన హింసను, అశ్లీలతను ప్రదర్శించవచ్చు. రాజకీయంగా పలుకుబడి ఉంటే నిజజీవిత సంఘటనలను కూడా వక్రీకరించి సినిమాలు తీయొచ్చు. ఓటీటీల్లో అంత స్వేచ్ఛ ఉంటుంది. కానీ ఆ స్వేచ్ఛలో కొంచెం కూడా మాలాంటి వాళ్లకు ఉండదు. అందుకే భారతదేశ సమగ్రత, ఐక్యత చుట్టూ తిరిగే చిత్రాలను తీయడానికి మాకు అనుమతి ఉండదు. కొన్ని చిత్రాలు తీయడానికి మనలో కొంతమందికి మాత్రమే సెన్సార్‌షిప్ ఉంది. ఇది అన్యాయం' అని పేర్కొన్నారు. తాను ఆత్మగౌరవంతో ఈ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. సెన్సార్‌బోర్డ్ సర్టిఫికెట్ ఇవ్వకపోతే తాను కోర్టులో పోరాడటానికైనా సిద్ధమేనన్నారు.

## శ్రీను వైట్ల దర్శకత్వంలో గోపీచంద్ చిత్రం విశ్వం




టాలీవుడ్ యాక్టర్ గోపీచంద్ నటిస్తోన్న చిత్రం విశ్వం శ్రీను వైట్ల దర్శకత్వంలో వస్తోంది. కొన్ని రోజుల క్రితం జర్నీ ఆఫ్ విశ్వం వీడియోను షేర్ చేయగా.. ఫన్, సీరియస్ ఎలిమెంట్స్‌తో సినిమా సాగనున్నట్టు చెప్పకనే చెబుతోంది. మళ్లీ చాలా రోజుల తర్వాత ఈ మూవీకి సంబంధించిన అప్‌డేట్‌ను టీజర్ రూపంలో అందించింది శ్రీను వైట్ల టీం. విశ్వం టీజర్‌ను మంగళవారం సాయంత్రం 4:05 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు తెలియజేస్తూ స్టైలిష్ లుక్ షేర్ చేశారు. ఇప్పుడీ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీని చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై పాపులర్ డిస్టిబ్యూటర్ కమ్ ఎగ్జిబిటర్ వేణు దోనెపూడి పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి తెరకెక్కిస్తు?న్నారు. గింజ గింజపై తినేవాడి పేరు రాసి ఉంటుంది. దీనిపై నా పేరు ఉంది.. అంటూ ఫస్ట్ స్ట్రైక్‌లో గోపీచంద్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో కావ్యథాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. గోపీమోహన్ స్క్రీన్ ప్లే సమకూరుస్తుండగా.. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ సారి గోపీచంద్ ఫుల్ లెంగ్త్ యాక్షన్ ప్యాక్‌డ్ రోల్‌లో కనిపించబోతున్నట్టు అర్థమవుతోంది. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌లో వస్తున్న తొలి సినిమా ఇది. ఇక ఫస్ట్ స్ట్రైక్‌లో తెగిపడటం.. తెగించగలడం క్రమాన ఫలితం.. విధాత విశ్వం అంటూ సాగే టైటిల్ ట్రాక్ సినిమాపై అంచనాలు పెంచుతోంది.




### సినీ రాజకీయ ప్రముఖుల అభినందనలు

### డిప్యూటి సిఎం అంటూ అల్లు అర్జున్ విషెస్

నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. ఇందులోభాగంగా నటుడు అల్లు అర్జున్ తాజాగా విషెస్ తెలుపుతూ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. 'హ్యాపీ బర్త్‌డే పవర్‌స్టార్, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గారు అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రజల కోసం నిరంతరం శ్రమించే జన హృదయ నేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, మన పవర్‌స్టార్ పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకంక్షలని దర్శకేందరుడు రాఘవేంద్రరావు తెలిపారు. గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన వ్యవస్థాపకులు పవన్‌కల్యాణ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై మీకున్న అంకితభావం, పట్టుదల అభినందనీయం. మీరు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థిస్తున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గొప్ప స్నేహశీలిగా, మానవతావాదిగా ప్రజాసేవలో నిమగ్నమైన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. సినీ నటుడిగా కోట్లాది మంది అభిమానుల గుండెల్లో నిలిచిన మీ ప్రస్థానం ఒక అధ్యాయం. రాజకీయ ప్రయాణంలో మీ సహనం, పోరాటం ఎందరికో స్ఫూర్తిదాయకం. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో మీరు వేసిన అడుగులు చరిత్రాత్మకం. ప్రజా నాయకుడిగా మీరు మరెన్నో పుట్టిన రోజులు చేసుకోవాలని, మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు కేంద్రమంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని అన్నారు. 'సంకల్పమే బలం, జనహితమే ధ్యేయంగా.. జన సంక్షేమం కోసం తపిస్తున్న జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆ కొండగట్టు ఆంజనేయస్వామి కృపతో ఎల్లప్పుడూ ప్రజా సేవలో తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లురో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వన్ అండ్ ఓన్లీ పవర్‌స్టార్, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు మరెన్నో విజయాలు అందుకోవాలని.. ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నా. వినయం, అంకితభావంతో మీరు భారీ విజయాన్ని అందుకున్నారు. ఇలాగే ప్రజల కోసం సేవ చేయాలని కోరుకుంటున్నానని నిర్మాత బన్నీ వాస్ అన్నారు. ఈ పుట్టినరోజు నాకు ఎంతో ప్రత్యేకం. ఎందుకంటే జెండా పట్టిన జనసైనికులకు, నమ్మి నడిచిన నాయకులకు, నువ్వు వస్తే మార్పు తెస్తావ్ అని ఎదురుచూసే నాలాంటి ఎంతోమందికి మర్చిపోలేని బహుమానం ఇచ్చిన ఏడాది కాబట్టి. ఉన్నత విలువలున్న వ్యక్తి ఉప ముఖ్యమంత్రిగా చేసుకుంటున్న మొదటి పుట్టినరోజు కాబట్టి మరీ ప్రత్యేకం. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లు జనసేనాని అంటూ అన్న నాగబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్.. ఎంతోమందిలో స్ఫూర్తి నింపిన నాయకుడు.. ఎన్నో లక్షల మంది ఆశాకిరణం.. గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు హ్యాపీ బర్త్‌డే కోట్లాది మంది ప్రేమ, ఆశీస్సులు మీకు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు మెహర్ రమేశ్ ప్రకటించారు. ఇతడే మన కల్యాణ్ నుండి ఈయనే మన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వరకూ ఎదిగిన మీ చరిత్ర అనితర సాధ్యం ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మీ తీరు ఆచరణీయం. అన్నయ్యకు తమ్ముడిగా మొదలై లక్షలాది తమ్ముళ్ళకి అన్నయ్యగా మారిన మీరు ఇంతింతై వటుడింతై అన్నట్లు ఇంకా అత్యున్నత శిఖరాలను అధిరోహించాలి. కథానాయకుడిగా గెలిచి ప్రజల నాయకుడిగా నిలిచిన మీ జీవితం స్ఫూర్తి దాయకం. హ్యాపీ బర్త్‌డే పవన్‌కల్యాణ్ అని ఎస్‌కెఎన్ అన్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com